సుబ్బారావు బ్రహ్మచారి. అమ్మాయిల ప్రక్కన కూర్చొని సినిమా చూడటం అంటే మహా సరదా! ఆ రోజు సినిమా కెళ్ళిన సుబ్బారావు ప్రక్కన ఉన్న సీటు ఆపాడు. దాంట్లో ఎవరూ కూర్చోకుండా జాగ్రత్త పడ్డాడు. పిక్చర్ మొదలవుతుండగా ఓ ఇరవై ఏళ్ళ అమ్మాయి వచ్చి "ఈ సీట్లో ఎవరైనా ఉన్నారండీ" అని అడిగింది. సుబ్బారావు ఎగిరి గంతేసినంత పనిచేసి "లేరండీ, కూర్చోండి" అన్నాడు. ఆ అమ్మాయి కూర్చుంది. పిక్చర్ స్టార్టయ్యింది. ఇంక సుబ్బారావు ఆనందానికి అంతులేదు. ఆమెను తాకాలని పదే పదే ఆరాటపడుతున్నాడు. ఆమె చేయిమీద తనూ చేయి వేసి ఏదో విషయాన్ని ఆమెకు చెబుతున్నాడు. సుబ్బారావు

## అందమైన అనుభవం

ఆరాటాన్ని గమనించి ఆ అమ్మాయి ముసిముసిగా నవ్వు కుంది. ఇంతలోకే ఇంట్రవెల్ అయ్యింది. "సినిమా బాగుంది కదండీ" అన్నాడు సుబ్బారావు. "బాగుంది" అన్నదా అమ్మాయి. ఆమె వద్దన్నా వినకుండా కూల్ డ్రింక్స్ కూడా తెప్పించాడు. సినిమా మళ్ళీ మొద



లయ్యింది. ఏవేవో జోక్స్ చెప్పి ఆమెను నవ్వించాడు. సినిమా అయిపోగానే 'వెధవ సినిమా! ఇపుడే అయిపో వాలా' అని మనసులోనే తిట్టుకొని హాలు బయటకు నడిచాడు. ఆ అమ్మాయి జనంలో కలిసిపోయింది.

**రాచకట్ల లత**

అమ్మాయిలతో సినిమా చూడటం ఎంత అందమైన అనుభవం అనుకొని తన అదృష్టానికి పొంగిపోయాడు. ఇంటికొచ్చేసి 'టైం ఎంతయిందబ్బా' అని వాచీ చూసు కునేసరికి వాచీ లేదు, వ్రేలికి ఉన్న ఉంగరమూ లేదు.

"అయ్యబాబోయ్" అని గట్టిగా కేకేసి ప్రక్కనే ఉన్న మంచంలో దభేలుమని పడ్డాడు పాపం సుబ్బారావు!!

కామేశానికి ఆడవాళ్ళని చూస్తే కన్నుకొట్టే అల వాటు ది. పెళ్ళయి కామేశంతో కాపరం చెయ్యటానికి వచ్చిన రాజేశ్వరికి వరస సుతరామూ నచ్చలేదు. "తప్పు కాదటండీ! వాళ్ళు చెప్పుచ్చుకోరూ?" అంటూ నచ్చ చెప్పటానికి ప్రయత్నించింది. "కనుపించిన కోమలాంగి కళ్ల కనుకొట్టి తిట్టించుకోవటం నాకు మాత్రం ఇష్టమా డాళింగ్! నువ్వయినా వాళ్ళకి సర్ది చెప్ప- కంట్లోని నరాల బలహీనత వల్ల మా వారికా జబ్బు వచ్చిందని, మీరేమీ తబ్బిబ్బుపడవద్దనీ—" అన్నాడు కామేశం భార్యని బాహువుల్లో బంధిస్తూ. భారతనారీ శిరోమణి గదా! భర్త వాక్యపాలన చేసి... తనకోసం వచ్చే ఇరుగుపొరుగు అమ్మలక్కలు... కన్నె పిల్లల తిట్ల భారం నుంచి కామేశాన్ని విముక్తుణ్ణి చేసింది! భార్యకి ప్రత్యుత్తరలు చెప్పాల్సిన రీతిలో చెప్పిన కామేశం ఇంక ముప్పు లేదనుకొని, ఇంటికి అనేక పనుల మీద భార్య కోసం వచ్చే అంగనామణులందరికీ రంగరంగ వైభవంగా చిత్రవిచిత్రమైన పోజుల్లో కళ్ళు చికిలించి కొట్టసాగాడు. వాళ్ళకు ఒళ్ళు మండిపోయినా, పాపం రాజేశ్వరికిచ్చిన మాట శాపంలా వుండిపోయి లోలోపలే తిట్టుకుంటూ.. నుదురు కొట్టుకుంటూ వెళ్ళిపోయేవాళ్ళు! నాలుగు రోజులయ్యేసరికి పతిదేవుల మితిలేని కామావేశాన్ని పసి కట్టేసింది రాజేశ్వరి. 'ఆడవాళ్ళు కనిపించేసరికి కొట్టే కన్ను మగవాళ్ళతో మాట్లాడేప్పుడు బాగానే వుంటుం దెందుకని?' ఆమె మెదడులో ఏదో మెరిసింది!

## కన్నుకొట్టి చూడు!

ఇంకోవారం రోజుల తరువాత మొదటిసారిగా భర్తకి కన్నుకొట్టింది రాజేశ్వరి. అదిరిపోయిన కామేశం "ఏమిటే ఇది?" అన్నాడు. "నిన్ననే లేడీ డాక్టరు దగ్గరకెళ్ళి చూపించుకొచ్చానండీ! మగ డాక్టరయితే నేను కన్ను కొట్టగానే... తను చెంగు పట్టుకుంటాడు గదా! మీ లాగే నాకు కూడా కంట్లోని నరాలు బలహీనమయి ఈ జబ్బు వచ్చిందని చెప్పింది. పోతే గమ్మత్తయిన విషయం ఇంకోటి చెప్పింది... ..."

"ఏమిటది?" నెత్తిన చేతులు పెట్టుకుంటూ అన్నాడు.

"మీరు ఆడవాళ్ళు కనిపిస్తే ఎలా కన్నుకొడతారో... అలాగే నేను కూడా మగవాళ్ళు కనిపిస్తేనే కన్ను కొడతానట!" దీనంగా ముఖం పెట్టింది రాజేశ్వరి.

శోష వచ్చినట్టు వెనక్కివాలిపోతున్న కామేశాన్ని గమనించి- "దీనికో విరుగుడు కూడా చెప్పిందం డోయ్!" అంది. "తొరగా చెప్పి ఏడు" అన్నాడు కామేశం ఉత్కంఠ భరించలేక... ఉక్రోషం పట్టలేక.

"మీరు ఆడవాళ్ళకి కన్ను కొట్టటం మానేసిన మరుక్షణంలో నేను మగవాళ్ళకి కన్ను కొట్టటం మానే స్తానట! ఆపైన మీ ఇష్టం" అంది రాజేశ్వరి. ఆ క్షణం నుంచీ కామేశం ఆడవాళ్ళకి కన్నుకొట్టినట్లు దాఖలాలేవీ లేవు.

విజేత రాజేశ్వరి మాత్రం రాత్రిపూట మనస్ఫూర్తిగా పయ్యాటల్లో ఉయ్యాలలూగిస్తోంది కామేశాన్ని.

**- వడ్లమన్నాటి కుటుంబరావు**

అది యూనివర్సిటీ కాంపస్. ఎల్లుండి నుంచి సెకండ్ సెమిస్టర్ పరీక్షలు జరుగనున్నాయి. పోస్ట్‌పోన్ చెయ్య మని ఎంత రిక్వెస్ట్ చేసినా రిజిస్ట్రార్ ఒప్పుకోలేదు. ఇంతలో ఒక కారు స్పీడ్‌గా వచ్చి నితేష్ కూర్చున్న మోటర్ బైక్‌ని గుద్ది ఆగింది. నితేష్ ఎగిరి అవతల పడ్డాడు. దెబ్బలు మాత్రం తగల లేదు. ఆ కారులో నుంచి సంపత్ దిగాడు. కాంపస్‌లోని స్టూడెంట్స్ రెండు గ్రూప్‌లుగా విడిపోయారు. ఒకటి నితేష్‌కి సపోర్టింగ్‌గా, మరొకటి సంపత్‌కి సపోర్టింగ్‌గా.

"సంపత్ సారీ చెప్పాలి"

"నితేష్ సారీ చెప్పాలి" అన్న అరుపులతో కాంపస్ మారు మ్రోగిపోయింది. రిజిస్ట్రార్ కలుగజేసుకోవలసి

## పరీక్షలు-పోస్ట్‌పోన్‌మెంట్

వచ్చింది.

"సంపత్ సారీ చెబితేగాని మేము పరీక్షలు వ్రాయం" నితేష్ గ్రూప్ వాళ్లు నిక్కచ్చిగా చెప్పారు.

"నితేష్ సారీ చెప్పకపోతే మేము ఎగ్జామ్స్ బాయికాట్ చేస్తాం" సంపత్ గ్రూప్ వాళ్లు పట్టు పట్టారు.



నితేష్, సంపత్ ఇద్దరూ సారీ చెప్పడానికి ఒప్పు కోకపోవడం వలన పరీక్షలు నిరవధికంగా వాయిదా వేయబడ్డాయి.

పదిరోజుల తర్వాత నితేష్ రిజిస్ట్రార్ దగ్గరకి వెళ్లాడు—"జరిగినదానికి నన్ను క్షమించండి సార్. నేను సంపత్‌కి సారీ చెప్తాను."

**నాని ఎం.**

ఇంతలో "ఎక్స్క్యూజ్ మి సర్" అంటూ సంపత్ వచ్చాడు. వస్తూనే "ఐయామ్ సారీ నితేష్. ఆ రోజు జరిగినదానికి నన్ను క్షమించు" అన్నాడు.

మరో నాలుగు రోజుల తర్వాత పరీక్షలు జరిగి పోయాయి. స్టూడెంట్స్ వాళ్లకి కావలసిన పోస్ట్‌పోన్ మెంట్ మరో విధంగా సాధించారు. ●